క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : దిర్శనపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బిక్కుమళ్ల, మాచనపల్లి, అల్లునూరు గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ ప్రణయ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. దిర్శనపల్లి, ముకుందాపురం సబ్ స్టేషన్‌ల మధ్య 33కేవీ లైన్ నిర్మాణంలో భాగంగా ఉదయం 10గంటల నుంచి 2గంటల వరకు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా గోదావరి జలాల విడుదల

అర్వపల్లి : కొడకండ్ల మండలం బయ్యన్న వాగు రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి గోదావరి జలాలను తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ బుధవారం విడుదల చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు



అర్వపల్లిలో విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి: మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మహా యజ్ఞం చేశారు. అనంతరం 500 మందికి అన్నదానం చేపట్టారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని విశ్వకర్మ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోలోజు మోహనాచారి, రాగి అనిల్‌కుమార్, జి.వెంకటేశ్వర్లు, జి.నాగేంద్రాచారి, రాగి శ్రీధర్, రాగి మహేష్, కొప్పోజు యాదగిరి, టి.గిరిబాబు, పి.మధు, బి.శేఖర్, యాగయ్యచారి, యాగయ్య, పి.హరీష్, గుగ్గిళ్ల వేణు, రామ్మూర్తి, టి.జలంధర్, వీరాచారి పాల్గొన్నారు.

వేల్పుచర్ల రోడ్డును బీటీ చేయాలని వినతి

అర్వపల్లి : మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామ ఫార్మేషన్ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని కోరుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వజ్జె రవి, చిక్కుళ్ళ శేఖర్, చెరుకు వెంకన్న, ఖమ్మంపాటి జగన్, అంజయ్య, శ్రీను, జానయ్య, వీరయ్య, శ్రీధర్, మహేష్, బాలకృష్ణ, అంజయ్య, శంకర్, మనోజ్, శంకర్, వజ్జె అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

పెన్‌పహాడ్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి స్రవంతి, ఏపీఓ రవి, ఎంపీఓ సంజీవయ్య, ఈసీ మహేష్, ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సూపర్‌వైజర్ భూతరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌టీఓ జాతీయ సెక్రటరీగా గోలి పద్మ



నియామకపత్రం అందజేస్తున్న సభ్యులు

సూర్యాపేటటౌన్ : ఈ నెల 14, 15 తేదీల్లో లక్నోలో జరిగిన ఆల్ ఇండియా ఫెడరేషన్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఏఐఎఫ్‌టీఓ) జాతీయ కార్యవర్గ సమావేశంలో సూర్యాపేట జిల్లాకు చెందిన జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం గోలి పద్మ జాతీయ డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికయ్యారు. ఈమె ప్రస్తుతం పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. జాతీయ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా ఆమెకు పీఆర్‌టీయూ తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అంకతి వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పులుసు శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

పరిశుభ్రత పాటించాలి

నాగారం : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ ధార శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంగా భాగంగా మంగళవారం పసునూర్ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బింగి శ్రీనివాస్, ఏపీఓ రవి, ఉపాధ్యాయుడు వెలుగు వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నజీర్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు.

– సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట టౌన్: జెడ్పీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్



సూర్యాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, తదితరులు



సూర్యాపేట : మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, తదితరులు



సూర్యాపేట టౌన్: ఎస్పీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



సూర్యాపేట టౌన్: ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, ఆస్పత్రి సిబ్బంది



పెన్‌పహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో..



అర్వపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న తహసీల్దార్ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది



తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



మద్దిరాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అవిలమల్లు యాదవ్, పాల్గొన్న నాయకులు



తుంగతుర్తిలోని పీఏసీఎస్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు



తుంగతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో..



నాగారం తహసీల్దార్ కార్యాయంలో జెండాను ఎగురేస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య



చివ్వెంల : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ



ఆత్మకూర్ (ఎస్) : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేకాధికారి



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

భారత కమ్యూనిస్టు పార్టీతోనే నిజాం నుంచి విముక్తి

మద్దిరాల : నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణను విముక్తి చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు మూరుగుండ్ల లక్ష్మయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ముకుందాపురం గ్రామంలో 200 మంది కార్యకర్తలతో కలిసి గ్రామంలో ర్యాలీ తీశారు. అనంతరం అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించారు. సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

చార్లెట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



వాహనాన్ని ప్రారంభిస్తున్న ఏఎస్పీ

చివ్వెంల : రామ్‌కోటి తండా చార్లెట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని సూర్యాపేట ఏఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. ఖమ్మంలోని వరద బాధితుల కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు సమకూర్చిన నిత్యావసర సరుకులతో వెళ్తున్న వాహనాన్ని మంగళవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ బి.వెంకట్ రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాటోతు డేవిడ్‌రాజ్, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీలో చేరిక

నూతనకల్ : చిల్పకుంట్లలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంగళవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరారు. గ్రామానికి చెందిన పంతం వీరయ్య, గోల్కొండ పరమేష్‌లతో పాటు మరి కొంత మందికి ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దగ్గుల మల్లయ్య, ఉప్పుల మల్లయ్య, భూపాల్‌రెడ్డి, బిక్కి రవి, సుధాకర్, సైదులు, లింగయ్య, రమేష్ పాల్గొన్నారు.

రూ.1.26లక్షలు పలికిన లడ్డూ

అర్వపల్లి : అర్వపల్లిలోని వై జంక్షన్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద మంగళవారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థపకుడు తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ దంపతులు పాల్గొని రూ.1.26లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. అలాగే మరో లడ్డూకు ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న వేలం పాడి రూ.1,17,116లకు దక్కించుకున్నాడు.

మైనార్టీ నాయకుడిని వరించిన లడ్డూ

సూర్యాపేట: 9వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద లడ్డూకు వేలం నిర్వహించగా రూ.78,116లకు జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు ఎండీ అబ్బాస్ దక్కించుకున్నారు.

మద్దిరాల : కుక్కడంలో ఆదర్శయూత్ ఆధ్వర్యంలోని విగ్రహం వద్ద లడ్డూను బింగి శ్రీను ఉప్పమ్మ దంపతులు రూ.17,616లకు దక్కించుకున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



మద్దిరాలలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తుంగతుర్తిలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మద్దిరాల : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సెక్రటేరియట్ ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్, మాజీ వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లు కపోత్తంరెడ్డి, లౌవుడ్యా వెంకన్న, దామెర్ల వెంకన్న, వడ్డాణం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు అర్వపల్లిలో మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, కె.దశరథ రామారావు, నిద్ర సంతు, కిరణ్, వెంకన్న, లింగస్వామి, ఉపేందర్, జి.వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, గుడిపాటి వీరయ్య, వెంకన్న, రాములు, దాసు, వెంకట్, దశరథ, యాకన్న, లింగయ్య,



అర్వపల్లిలో..

శ్రీనివాస్, వెంకటేష్, ఉప్పలయ్య, మహేందర్, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

తిరుమలగిరి : సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, ఎం.సురేందర్, మూల వెంకట్‌రెడ్డి, బర్ల వెంకన్న, బర్ల శ్రీను, కందుకూరి బాబు, దయాయాదవ్, వీరేష్, సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.

నూతనకల్ : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, నాయకులు బత్తుల సాయిలుగౌడ్, గాద్దుల లింగరాజు, మొగుళ్ల వెంకన్న, గడ్డం యాదగిరి, వీరు యాదవ్, కొచ్చెర్ల బాబు, గాద్దుల అవిలయ్య, పంతం కృష్ణారెడ్డి, అశోక్, మూరగుండ్ల సైదులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో నిరసన తెలుపుతున్న నాయకులు



నూతనకల్‌లో విగ్రహానికి పాలాభిషేకం..

బాధిత కుటుంబానికి పరామర్శ

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మట్టపల్లి నర్సమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మృతురాలి కుటుంబాన్ని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ మంగళవారం పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జీడీ భిక్షం, పెన్‌పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, నిమ్మల శ్రీనివాస్, రౌతు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే

భానుపురి : సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజల పోరాట చరిత్రకు విద్రోహ దినమే అని, అది చారిత్రక సత్యమని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, కిరణ్ కుమార్, పుల్లూరు సింహాద్రి, సామ నర్సిరెడ్డి, బండి రవి, దండి ప్రవీణ్, వీరబోయిన లింగయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

హైదరాబాద్ స్టేట్ కమ్యూనిస్టుల చేతుల్లోకి వెళ్తుందని 4,000 మందికి పైగా కమ్యూనిస్టులను ఊచకోత కోశారని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. పట్టణంలోని కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణి, మనీషా, పూజిత, హాసిని, శ్రీజ, ప్రవీణ్, తరుణ్, సాయి, ధనుష్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చీకటి రోజు

సూర్యాపేటటౌన్ : సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చీకటి రోజు అని ప్రజా ఐక్య వేదిక నాయకులు అన్నారు. మంగళవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నల్ల జెండాలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, నల్లెడ మాధవరెడ్డి, గుండాల సందీప్, వెంకట్ యాదవ్, అబ్దుల్ కరీం, నాగేందర్ నాయక్, కోటయ్య పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు

నాగారం : పటేల్ యూనియన్ సైన్యాలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై, ప్రజలపై దాడి చేసిన సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే అని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని యానాల వీరారెడ్డి స్థూపం వద్ద నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య, సంపేట కృష్ణమూర్తి, దొందోలు ధనుంజయ్య, నాతి ఉప్పలయ్య, పడిశాల సంజీవ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నూతనకల్ : సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే అని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. మంగళవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు పెద్దింటి రంగారెడ్డి, కునుకుంట్ల సైదులు, మున్నా అశోక్, కూసు ఉప్పలయ్య, సత్యం, క్రాంతి, సంజీవ, రాములు తదితరులు పాల్గొన్నారు.



భానుపురి : సూర్యాపేటలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు



నాగారంలో వీరారెడ్డి స్థూపం వద్ద..



నూతనకల్‌లో..

సాయుధ పోరాట అమరులకు ఘన నివాళి

తిరుమలగిరి : సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలో మంగళవారం అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, కడెం లింగయ్య, మూల సత్తయ్య, కడారు లింగయ్య, నీర్మాల యాకయ్య, పానుగంటి శ్రీను, బందెల అబ్రహం, మిట్టపల్లి లక్ష్మి, సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి, రాంప్రభు, పోరెండ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

భీంరెడ్డి నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి

తుంగతుర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం కొత్తగూడెం గ్రామంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేపాక చంద్రయ్య, కామ అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

శేషయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఎం సీనియర్ నాయకుడు పొన్నం శేషయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి కోరారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో శేషయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మద్దెల రామ్మూర్తి, భూరెడ్డి అమృతారెడ్డి, పొన్నం చంద్రయ్య, ఉప్పలయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నూతనకల్ : మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ కార్మికులు మంగళవారం చిల్పకుంట్ల ప్లాంట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ల గోపాల్ మాట్లాడారు. ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు రమేష్, శేఖర్, శ్యామ్, వీరయ్య, కూసు ఉప్పలయ్య, కృష్ణ పాల్గొన్నారు.



ప్లాంట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు